జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
ఆదివారం 30-11-2025 పేజీలు : 9


మల్లాపూర్ నవంబర్ 30,ప్రజాజ్యోతి:-

మల్లాపూర్ మండలంలో ఈసారి సర్పంచ్ ఎన్నికల వాతావరణం పూర్తిగా నూతన రూపం దాల్చింది.మండలంలోని 23 గ్రామాలన్నీప్రచార శైలిలో పెద్ద మార్పును చవిచూస్తున్నాయి.గోడ మీది పోస్టర్లు, వీధుల్లో మైక్‌సెట్ ర్యాలీలు,బృందాలతో తిరిగే పాత తరహా ప్రచార శబ్దం ఇప్పుడవి ఎక్కడా కనిపించవు.గ్రామాల్లో ప్రచారం దిగివచ్చి వీధుల్లో ఆగిపోయినా.. సోషల్ మీడియా వేదిక మాత్రం క్షణం నిమిషం ఆగడం లేదు.గ్రామాల్లో ప్రచార రంగం పూర్తిగా యువత చేతుల్లోకి వెళ్లిపోయింది.ప్రతి ఫోన్ ఒక ప్రచార ఆయుధంగా మారిపోయింది. తమకు నచ్చిన నాయకుడి పనులనుగుర్తుచేస్తూయువత వాట్సాప్ గ్రూపుల్లో,ఫేస్‌బుక్‌లో,షార్ట్ వీడియోలరూపంలోభారీడైలాగులను విరజిమ్ముతున్నారు.అభివృద్ధి అంటేమా నాయకుడే,బిర్యానీకి కాదు,పనిచేసేవారికి ఓటుఅంటూ ప్రచారం చేస్తున్న గ్రామాల్లో చక్కర్లు కొడుతోంది.ఈ దృశ్యం చూస్తుంటే ఈసారి రాజకీయం వీధుల్లో కాదు..ఫోన్లలోనే జరుగుతున్నదన్న నిజం స్పష్టంగా కనిపిస్తోంది.

మిగతా 9లో...

# వీధుల్లో నిశ్శబ్దం

# ఫోన్లలో ప్రచార ధుమారం



- సోషల్ మీడియాలో యువత దండయాత్ర- పోస్టర్లు తగ్గాయి.. స్టేటస్ లే మాట్లాడుతున్నాయి
- గ్రామాలు నిద్రలో.. ఫోన్లు మాత్రం రాజకీయ జాగారంలో- 23 గ్రామాల్లో యువత జోరు
- సోషల్ మీడియాలోనే సర్పంచ్ ప్రచారం

# అగ్ని ప్రమాదంతో బతుకులు ఆగం

5 లో..



- కొండగట్టులో దుకాణ సముదాయానికి అగ్నిప్రమాదం
- కాళీ బూడిదైన ఆట వస్తువులు ,నిత్యవసర వస్తువులు
- కన్నీటి పర్యంతమవుతున్న అగ్ని ప్రమాద బాధితులు

## క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ధృఢత్వం లభిస్తుంది

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

8



# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):** సిరిసిల్ల పట్టణంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సంగీత శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరించారు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి బస్ స్టేషన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు సంగీత శ్రీనివాస్ చేత జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగీతం శ్రీనివాస్ ను సన్మానించారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతనంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు స్వీకరించిన సంగీతం శ్రీనివాస్ కి అభినందనలు తెలియచేసారు యూత్ కాంగ్రెస్ నాయకుడిగా జిల్లా కాంగ్రెస్ నాయకులుగా పనిచేసారని చెప్పారు పరిశీలకులు ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఎంపిక జరిగిందని చెప్పారు కరీంనగర్ కు మేడిపల్లి సత్యం ను నియమించామని చెప్పారు సర్పంచ్ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లో ధైర్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోటీ చేయాలన్నారు ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చెప్పాలన్నారు ఉచిత బస్సు ప్రయాణం,రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, నియోజకవర్గంకి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుంది ,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తామని అన్నారు,రైతు రుణమాఫీ ,రైతు భరోసా, వడ్లు కి బోనస్ అందిస్తుందన్నారుచేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందనారు 2009 లో ఎంపీ గా గెలిచినప్పుడు 5 నియోజకవర్గాల్లో మెజారిటీ వచ్చి ఇక్కడ రాలేదని అయిన ఇక్కడ జడ్పీటీసీ గెలిచామన్నారు సర్పంచ్ లు మనవారు అయితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు గెలవవచని చెప్పారు సిరిసిల్ల చేనేత వర్గానికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.ప్రాజెక్టులు ,రైతాంగానికి సంబంధించి అనేక కార్యక్రమాల గత ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయలేదన్నారు ,ఉద్యోగాలు ఇవ్వలేదు , డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదన్నారు మంచి వర్షాలు కురిసి ప్రాజెక్ట్ లు నిండితే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అంటున్నారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అందరినీ కలుపుకొని పోతూ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో కూడా విజయం సాధించాలి జిల్లా మంత్రులుగా ,శ్రీధర్ బాబు ,అడ్లూరి ,విప్ ఆది శ్రీనివాస్ , ఇతర ఎమ్మెల్యేలు ఈ జిల్లాలో ఉన్నామని పార్టీని బలోపేతం చేసుకొని ఇక్కడ జెండా ఎగురవేద్దామన్నారు మన ప్రభుత్వం ద్వారా ఇక్కడ జరిగిన కార్యక్రమాలు పథకాలు ఇంటింటికి తిరిగి కాలికి బలంపం కట్టుకొని తిరగాలన్నారు.సిరిసిల్ల చేనేత కార్మికుల బకాయిల తీర్చాం. వారికి చేతి నిండా పని కల్పించడానికి మహిళా సంఘాలకు చీరలు ఇక్కడే తయారు అయ్యాయిఅని చెప్పారు.ఈ ప్రాంత సమస్యలు పరిష్కారం అయ్యేందుకు మేమంతా మీకు అండగా ఉంటామని ఆది శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు మిగతా జిల్లాల కంటే సిరిసిల్ల లో బలంగా ఉన్నామని చెప్పుకోవాలన్నారు మేము బలహీనంగా ఉన్నామని భావన నుండి బయటకు రావాలన్నారు సర్పంచ్,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలిని మన ప్రభుత్వంలో ఏం చేశామో చెప్పాలని బలహీన తత్వం నుండి బయటకు వచ్చి ధైర్యంగా కోట్లడాలన్నారు జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి సంగీతం శ్రీనివాస్ పని చేయాలని అందరిని ఐక్యం చేసుకొని పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హనుమంతరావు జిల్లా గ్రంథాల చైర్మన్ పుట్టినరోజులు చొప్పదండి ప్రకాష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప కాలుష్యం నాయకులు పాల్గొన్నారు.



# వైద్యుల అంజన్ కుమార్ ను సన్మానించిన జిల్లా కురుమ సంఘం నాయకులు

**కరీంనగర్ టౌన్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామకమైన వైద్యుల అంజన్ కుమార్ ను కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కడారి అయిలన్న కురుమ ఆధ్వర్యంలో సంఘం నాయకులుఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుచూ కురుమలకు అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉంటానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కడారి అయిలన్న కురుమతో పాటు జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల పెద్ద నర్సయ్య కురుమ, ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ కర్రె శ్రీనివాస్ కురుమ,



ట్రస్ట్ కోశాధికారి ఇరుమల్ల మల్లేశం కురుమ, నగర కురుమ సంఘం అధ్యక్షులు కర్రె శ్రీనివాస్ కురుమ, బీర్ల రాజు కురుమ, కర్రె గంగయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు కలిసిన

## ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూరి

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ బీసీ నాయకులు బండారి బాల్ రెడ్డి ,రాచర్ల తిమ్మాపూర్ కోపరేటివ్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి ఆదివారం రోజు సిరిసిల్లకు పర్యటన కు వచ్చిన కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు కలిసి సర్పంచ్ గా పోటీ చేస్తున్నారని ఆశీర్వాదం తీసుకున్న బుగ్గ



కృష్ణమూర్తి ఈ సందర్భంగా ఈ హనుమంతరావు “పంతులు ఈసారి నువ్వు గెలుస్తావోయ్ “అని అన్నారు.
కష్టపడి ఓటర్లను మెప్పించి కాంగ్రెస్ గెలిపించాలనిపార్టీ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

# తోట ఆగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కేటీఆర్

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 30( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను సిరిసిల్ల శాసనసభ్యులు మరియు రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఎల్లారెడ్డి పేట లోని స్వగృహంలో ఈమధ్య భుజము నొప్పితో శస్త్ర చికిత్స చేయించుకున్న ఆగయ్యను పరామర్శించారు కొద్దిసేపు ముచ్చటించారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య పరీక్షల ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండే అవకాశం ఉంటుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఖాన్ పుర లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో సితార హాస్పిటల్ సౌజన్యంతో మహమ్మద్ జాఫర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య శిబిరాల ద్వారా ఆరోగ్య సమస్యలు ఉంటే బయటపడే అవకాశం ఉంటుందని మొదటి దశలోనే రోగ నిర్ధారణ జరుగుతే మందుల ద్వారా ఆరోగ్య సమస్యను పరిష్కారం చేసుకునే అవకాశం ఉంటుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ ఉచిత మెగా శిబిరంలో 350 మందికి పైగా హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు తీసుకొని వెళ్లారు.ఈ వైద్య శిబిరం సితార హాస్పిటల్ ఎండి డాక్టర్ జాదవ్ రాజ్ కుమార్, డాక్టర్ వెంకట్ భరద్వాజ్ పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్,ముఫ్తీ మహమ్మద్ అలీమొద్దిన్,ఎంఎ కరీం ఖాద్రి,మహమ్మద్ రఫీక్, సయ్యద్ మాజిద్ ఫజల్,ఎంఎ ముజీబ్,జీడి రమేష్,షెహన్నా,శబానా మహమ్మద్, మసూమ్ ఖాన్,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి సప్త వింశతి వార్షికోత్సవం కల్యాణం





**జగిత్యాల రూరల్, నవంబర్30, ప్రజాజ్యోతి:** జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్తవింశతి వార్షికోత్సవ కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ సప్తవింశతి వార్షికోత్సవ కళ్యాణంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు ఆనంద్ రావు మాజీ ఎంపీటీసీ సునీత లక్ష్మణ్ నాయకులు శేఖర్ రెడ్డి శ్రీనివాస్ జయ వర్ధన్ రెడ్డి రాజ్ రెడ్డి అభి రెడ్డి ఉదయ్ శ్రీకర్ మహేష్ వినీత్ జనార్ధన్ రెడ్డి వినీల్ హరీష్ రాకేష్ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో బీజేపీ సమావేశం

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకంపై చర్చ



**ముస్తాబాద్, నవంబర్ 30 ( ప్రజా జ్యోతి ):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముస్తాబాద్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ హాజరై పార్టీ కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు.సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంత్ గౌడ్, మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ పాల్గొన్నారు. అదనంగా మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, చిట్టినేని శ్రీనివాస్ రావు, మెంగని మహేందర్, కస్తూరి కార్తీక్ రెడ్డి, కోల కృష్ణ, మండల ఉపాధ్యక్షులు గుండవేణి తిరుపతి, చికోటి మహేష్, వరి వెంకటేష్, మీస శంకర్, దీటి సత్యం, పద్మ, గూడ బాల్ రెడ్డి, మహేష్, హరీష్, నరేష్, మీస శ్రీను, వంశీ, వేణు తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచులుగా గెలిపించే బాధ్యత స్థానిక నాయకులదే

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్‌నవంబర్30(ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఆయా గ్రామాల పార్టీ నాయకులపైననే ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో



సర్పంచ్ అభ్యర్థులుగా ఖరారైన బొడిగె జ్ఞానేశ్వరి-కొండయ్యగౌడ్, పెరుక రవీందర్ ఆదివారం మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక నాయకులు,కార్యకర్తల అభిప్రాయాల మేరకు వీరి అభ్యర్థిత్వాలను ఖరారు చేసినట్టు చెప్పారు.కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎన్నికల బరిలో దిగే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత స్థానిక నాయకులపైననే ఉంటుందన్నారు.ఎన్నికల వేళ చిన్న విషయాలను పెద్దిదిగా చేసుకోకుండా అందరూ సమన్వయంతో పని చేసి సర్పంచులుగా మనోళ్లను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, బొడిగె కొండయ్య, పెరుక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.పోలంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా మహిళా న్యాయవాది తిమ్మాపూర్ మండలం పోలంపల్లి సర్పంచ్ గా బొడిగె జ్ఞానేశ్వరి బరిలో దిగనున్నారు. న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్న ఆమె అభ్యర్థిత్వాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ మేరకు ఖరారు చేశారు. ప్రస్తుతం ఆమె భర్త కొండయ్య కూడా న్యాయవాదిగా కరీంనగర్ కోర్టులో పని చేస్తున్నారు.అంతే కాకుండా గతంలో ఆయన గట్టుదుద్దెనపల్లి విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ గా కూడా పని చేశారు. అలాగే నర్సింగాపూర్ జనరల్ స్థానంలో పెరుక రవీందర్ పేరు ఖరారైంది. ఇతని సతీమణి అంజలి తిమ్మాపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు గతంలో పని చేశారు. ఈ ఇద్దరు అభ్యర్థులు మండల ప్రజలకు సుపరిచితులు కావడం గమనార్హం.

# అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ

**- డ్రగ్స్,గంజాయి నిర్మూలనే లక్ష్యంగా క్రికెట్ టోర్నమెంట్**

**- యువతకు పోలీసుల సందేశం**



**కోరుట్ల నవంబర్ 30 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలో యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే కాకుండా, సమాజంలో వేగంగా పెరుగుతున్న డ్రగ్స్,గంజాయి వ్యసనం నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచేందుకు క్రీడలే ఉత్తమ మార్గం అన్నారు.ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ,డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని,ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్లు యువతను ఆరోగ్యకర దిశగా నడిపిస్తాయని,సమాజంలో డ్రగ్ దందాను నిర్మూలించేందుకు పోలీసు శాఖ కఠినంగా చర్యలు తీసుకుంటోందని అన్నారు.యువత చెడు మార్గాలకు దూరంగా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని,క్రీడలు శారీరక%-%మానసిక వికాసానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.- **డ్రగ్స్ ఫ్రీ కోరుట్ల లక్ష్యంగాటోర్నమెంట్ ప్రత్యేక ఆకర్షణ:**ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను పూర్తిగా డ్రగ్స్ అవగాహనపై కేంద్రంగా రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి మ్యాచ్ ప్రారంభానికి ముందు యువతకు డ్రగ్స్ ప్రమాదాలు,గంజాయివ్యసనం,దుష్ప్రభావాలు,కుటుంబాలపై,పడే భారం,పోలీసుల సహాయక సేవలు ఇలాంటి అంశాలపై సందేశాలు అందించనున్నారు.- **క్రీడల ద్వారా సామాజిక మార్పు నిర్వాహకుల లక్ష్యం:**ఈ సందర్భంగా అజర్ భాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మన పట్టణానికి దగ్గర పడకూడదు. క్రీడలు, ఆరోగ్యం, స్నేహం మూడింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడం మా ఉద్దేశ్యం.అజార్ బాయ్ ట్రోఫీ దీనికి ఒక ప్రారంభం మాత్రమే అని పేర్కొన్నారు.- **క్రికెట్ జట్టులు భారీగా పాల్గొనే అవకాశం:**డిసెంబర్ నెలలోనే జరగనున్న అజార్ బాయ్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ కోసం టీమ్ రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయి. వేరే రాష్ట్రాల నుండి జిల్లాల నుండి, పరిసర గ్రామాల యువత ఈ టోర్నమెంట్‌ను ఉత్సాహంగాస్వాగతిస్తున్నారు.ఈపోస్టర్‌ఆవిష్కరణ కార్యక్రమంలో అక్బరుద్దీన్, ప్రజా జ్యోతి రిపోర్టర్ సుజాయిత్ అలీ, రిజ్వాన్,అర్షత్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్‌లో కోతుల బెడదకు వినూత్న పరిష్కారం

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆలోచన హిట్



**ముస్తాబాద్, నవంబర్ 30 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి చేపట్టిన వినూత్న ప్రయత్నం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పంటలకు, ఇళ్లకు నష్టం కలిగిస్తున్న కోతుల ఉన్మాదాన్ని తగ్గించేందుకు ఆయన విభిన్నంగా ఆలోచించి కొత్త పద్ధతిని అమలు చేశారు. పయాజ్ అనే వ్యక్తికి ఎలుగుబంటి వేషం వేయించి ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో తిరిగేలా ఏర్పాటు చేశారు.ఈ దమ్మీ ఎలుగుబంటి వేషధారణను చూసిన కోతులు ఒక్కసారిగా భయపడి గ్రామ దరిదాపుల్లో కనిపించకుండా పారిపోవడం గ్రామస్థులను ఆశ్చర్యానికి గురి చేసింది ఈ ప్రయత్నంతో గ్రామంలో కోతుల బెడద గణనీయంగా తగ్గిందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాభివృద్ధిలో ఇలాంటి వినూత్న ఆలోచనలు ఎంతో సహాయపడతాయని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అ 'పూర్వ' సమ్మేళనం

## సిల్వర్ జూబ్లీ తో ఒక్కటైన విద్యార్థులు




**జమ్మికుంట, నవంబర్30,(ప్రజాజ్యోతి) :** ఇల్లందకుంట మండలం సిరిసేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను కు విద్యార్థులు స్వాగతం పలికారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధునయ్య, ఉపాధ్యాయులు చంద్రహారి,సమ్మయ్య, సంపత్,భాస్కర్ లు హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాల కబుర్లు, తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు..పూర్వ విద్యార్థులు గురువులను శాలువాలతో, మెమెంటోస్ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ 25సంవత్సరాల క్రితం పాఠశాల లో బోధించిన తమని గుర్తుపెట్టుకుని ఆప్యాయంగా ఆహ్వానించడం గొప్ప విషయమని అన్నారు... తమ వద్ద క్రమశిక్షణ తో కూడిన విద్యను అభ్యసించిన విద్యార్థులు ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు ఇతర బిజినెస్ రంగాలలో స్థిరపడి ఇతరుల కు సహాయం చేసే గొప్ప స్థాయిలో నిలబడినందుకు ఆనందంగా ఉందని వారిని అభినందిస్తూ ఆశీర్వదించారు... ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు కోడం రాజు, నెరెళ్ళ చిరంజీవి, పుట్ట రాజు,రేనుకుంట్ల దేవదాసు,మురహరి రాజు,దేవేందర్ రెడ్డి,కమలాకర్, ప్రవీణ్, పావని,విజయ, ఇంద్ర, స్వప్న,తిరుమల విద్యార్థులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు ఘన సన్మానం



**కరీంనగర్ టౌన్ నవంబర్ 30( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియామకమైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపెల్లి సత్యంను సన్మానించిన జిల్లా కురుమ సంఘం నాయకులుఈ నెల 26 రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన చొప్పదండి శాసన సభ్యులు మేడిపెల్లి సత్యం కరీంనగర్ లోని బాలాజి నగర్ లో గల వారి గృహములో మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందించి శుభాకాంక్షలు తెలుపడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య, చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షులు ఒగ్గు మల్లేశం, పంచాయితీ కమిటి జిల్లా అధ్యక్షులు కోరె గట్టయ్య, రామడుగు మండల అధ్యక్షులు కడారి వీరయ్య, సెవ్వాల్ల గంగయ్య, పెద్దిగారి తిరుపతి, ఎల్లమ్మల కృష్ణంరాజు తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జిల్లా ఎస్సీ సెల్ సీనియర్ నాయకుడు



**గంభరావుపేట నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):** గంభీరావుపేట కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎన్ఎస్ యూఐ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మద్దల రాజనర్స్ దాదాపు 30 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించి పార్టీలో గుర్తింపు లేక ఆ పార్టీకి రాజీనామా చేస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రాజీనామా పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి సమర్పిస్తూ నిరసన తెలిపారు గంభీరావుపేట పట్టణ కేంద్రానికి చెందిన మద్దల రాజనర్సు 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తూ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటూ కార్యకర్తకే న్యాయం జరగలేదని ఆవేదన చెందారు గత 10 సంవత్సరాలుగా తన ఇల్లు శిథిలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు అంబేద్కర్ సాక్షిగా రాజీనామా పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో 30 సంవత్సరాలుగా కార్యకర్త స్థాయి నుండి జిల్లా ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగి ఆ వ్యక్తికి ఇల్లు కూలిపోయి ఉండడంతో బతుకుదెరువు కోసం వేరే ప్రాంతంలో జీవిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుతెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని పేరుకే మాత్రం ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి తప్ప సరైన పేదలకు న్యాయం జరుగుతలేదని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలకు సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# దశమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ




**జగిత్యాల టౌన్, నవంబర్ 30,ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టణంలోని సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025నవంబర్ 30 ఆదివారం (భానువాసరే మార్గశిర మాసం శుక్ల పక్షం దశమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు.ఈ పర్వదినాన్ని సూర్య భగవానుని విశిష్టతను ఆలయ అర్చకులు వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడంవల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.దశమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేశారు తదనంతరం భక్తులు ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి స్వాతి, బోనగిరి సురేష్ రాధ, వేద శరణ్య,జీడిగే వేణుమాధవ్ వినీత,వాసం హరిత, గాలిపల్లి పరమేష్ వనిత, సిద్దార్థ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు చొప్పదండి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి



**చొప్పదండి, నవంబర్ 30(ప్రజా జ్యోతి):** డిసెంబర్ 8వ తేదీ నుండి రాజస్థాన్, జోధ్ పూర్ లో జరిగే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టుకు చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్( బాలురు) విద్యార్థి టీ. తరుణ్ కుమార్ ఎంపికయ్యారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ తెలిపారు. ఈ సందర్భంగా తరుణ్ కుమార్ ను జిల్లా విద్యాశాఖ అధికారి మొండయ్య అభినందించినట్లు చెప్పారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ ను, మండలంలో క్రీడలను ప్రోత్సహిస్తున్న మండల విద్యాధికారి పి.మోహన్( మండల ఎస్జీఎఫ్ ఛైర్మన్) ను కూడా అభినందించారని పేర్కొన్నారు. తరుణ్ కుమార్ గత నవంబర్ 21 నుండి 23వ తేదీ వరకు నల్గొండలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎం. వేణుగోపాల్ పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

## జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం మొండయ్య

### బాల వైజ్ఞానిక మేళాకు విశేష స్పందన




**కరీంనగర్బ్యూరో, నవంబర్ 30( ప్రజాజ్యోతి):** విద్యార్థులు పరిసరాలను నిశితంగా గమనిస్తూ కొత్త ఆలోచనల వైపు మనసును మళ్ళించడం ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రాణం పోయాలని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరాం మొండయ్య పేర్కొన్నారు. శనివారం నుండి మూడు రోజులపాటు కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో జరుగుతున్న బాల వైజ్ఞానిక మేళను ఆదివారం ఆయన సందర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ చుట్టూ ఉన్న పరిసరాల్లో, సమాజంలో నెలకొన్న సమస్యల్ని గుర్తించడం ద్వారా వాటికి పరిష్కార మార్గాలను కనుక్కోవడానికి ఆలోచన చేయాలని ఆయన సూచించారు. ఆవిష్కరణలు అనుకరణతో కాకుండా సృజనాత్మకతతో కూడిన ఆలోచనలతో కూడుకొని ఉండాలని, విద్యాబోధన ప్రణాళికల్లో శాస్త్రీయ దృక్పథానికి ప్రాధాన్యం ఉంటుందని దానికి అనుగుణంగానే విద్యాభ్యాసం సాగాలన్నారు. తరగతి గదిలో నిర్వహించే బోధనాభ్యసన ప్రక్రియలు బోధన ప్రణాళికలకు అనుగుణంగా ఉంటూ రెండింటిని సమన్వయం చేయడం ద్వారా అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని ఆయన వివరించారు.జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూకొత్తపల్లిలో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక మేళాకు విశేషణ స్పందన లభిస్తున్నదని, ఈరోజు జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 2652 మంది విద్యార్థులు మేళకు వచ్చారన్నారు. సోమవారం చివరి రోజు కాబట్టి మిగతా పాఠశాలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు సోమవారం రోజున ఈ వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్. భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి, గంగాధర, సైదాపూర్, గన్నేరువరం మండలాల విద్యాశాఖాధికారులు ఆనందం, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, కట్ట రవీంద్రాచారి, రామయ్య, గాజుల రవీందర్, స్తంభంకాడి గంగాధర్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకున్నే ఎన్నుకుందాం

**జగిత్యాల టౌన్, నవంబర్ 30,ప్రజాజ్యోతిః**

జగిత్యాల ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామం పై పట్టు ఉండి గ్రామ సమస్యల పై పూర్తి అవగాహన ఉన్న అభివృద్ధి చేసే నాయకున్నే గెలిపించుకోవాలని అని అన్నారు. గ్రామం అబివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది కావున ప్రతి ఒక్కరు నిజాయితీగా ఓటు హక్కును వినించుకోవాలి ప్రపంచ గతిని మార్చగల శక్తి ఒక్క 'ఓటు'కే ఉన్నది. అలాంటి ఆయుధాన్ని వృథా చేసుకోవడం, లేదా ప్రలోభాలకు గురై అమ్ముకోవడం వంటివి చేయడం రాజ్యాంగ విరుద్ధం. ఒక వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తించి, వ్యవస్థ మార్పునకు నాంది పలుకుతుంది ఓటు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ వంతు కర్తవ్యంతో ఉన్నత నాయకులను ఎన్నుకొనే విధానం ఎన్నిక. కాబట్టి ప్రతి పౌరుడు తమ ఓటును వినియోగం చేసుకొని సరైన నాయకుడిని ఎన్నుకున్నప్పుడే రాజ్యాంగ రచయిత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, ఆయన కన్న కలలు నెరవేరుతాయి. పురుషులతో పాటు మహిళలకూ సమాన ఓటు హక్కును కల్పించిన మహానేత అంబేద్కర్. 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు.



# అంబరాన్ని అంటిన సంబరాలు

**-జగిత్యాల గీత విద్యాలయం 2002-2003 ఎస్ ఎస్ సి పూర్వ**

**-విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..**

**-చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు ఆనందంలో పూర్వ విద్యార్థిని విద్యార్థులు**



**జగిత్యాల టౌన్, నవంబర్ 30,ప్రజాజ్యోతి:** పదవ తరగతి వరకు ఒకే చోట విద్యనభ్యసించిన వారంతా దాదాపు 22 ఏళ్ల అనంతరం ఒకే చోట కలిసి ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు.22 సంవత్సరాల తరువాత కలిసిన సందర్భంలో పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగిపోయారు తరువాత ఒకరి కి ఒకరి యోగ క్షేమాలు తెలుసుకొని సంబరాలు చేసుకున్నారు.ఈ సమ్మేళనంలో రాని విద్యార్థులతో వీడియో కాల్స్ లలో మాట్లాడుతూ సంతోష పడ్డారు జగిత్యాల గీతా విద్యాలయం ఉన్నత పాఠశాల లో 2002-2003 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్కూల్ లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. టీచర్లను విద్యార్థులు పుష్పగుచ్ఛాల ద్వారా సమ్మేళన వేదిక పైకి గౌరవంగా ఆహ్వానించారు.తరువాత వారి యొక్క వివరాలను తెలుపుకుంటు కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నారు విద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనంద పరవశంతో గడిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే అన్నారు.నాడు మాకు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ రంగాలలో స్థిరపడ్డామని అన్నారు. మాకు విద్య బుద్ధులు నేర్పిన గురువులు ఆ కాలంలో మాకు బెత్తం తో బుద్ధులు నేర్పరని ఆ రోజుల్లో ఆ చదువే బాగుండేది అని గుర్తు చేసుకున్నారు నేడు బెత్తాన్ని పక్కకు పెట్టి బట్టి పట్టి చదువుతున్నారు అని ఈ సందర్భంగా అన్నారు.నాటి చదువులే బాగున్నాయి గురువు,బెత్తమే మమ్ములను ఈ రోజు ఉన్నత స్థానంలో నిలిపాయి అని విద్యార్థులు అన్నారు. అనంతరం విద్యా నేర్పిన గురువుల్ని శాలువలతో మేమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఆచార్యులు మాట్లాడుతూ నాడు మా దగ్గర విద్యనభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడడం గర్వంగా భావిస్తున్నామని టీచర్లు అన్నారు. కార్యక్రమంలో టీచర్లు అశోక్, శ్రీనివాస్, కమల, శివ పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థులు మానస,రజిని,కల్లూరి రాజేష్, బైరినేని రతన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 68 వ సారి రక్త దానం చేసిన ఊట్నూరి రాధాకృష్ణారెడ్డి

**కరీంనగర్ టౌన్, నవంబర్ 30( ప్రజాజ్యోతి):** తల గాయంతో అపోలో రీచ్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన మిత్రునికి బ్లడ్ సెంటర్లోఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా సెక్రెటరీ ఊట్నూరి రాధాకృష్ణారెడ్డి రక్త దానం చేశారు. 68 వసారి బ్రేడ్ డొనేషన్ చేశానని రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పి కేశవ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ముందుంటారని తెలిపారు. రక్త దానం చేసినందుకు ఇప్పటివరకు గవర్నర్లతో బ్లడ్ డోనర్ అవార్డు తీసుకున్నారు. ఆపద సమయంలో ఎప్పుడు అవసరం ఉన్న రక్తం ఇవ్వడానికి ముందుంటామని తెలిపారు. బ్లడ్ బ్యాంకులలో బ్లడ్ ఇవ్వడం ప్రాణాలను కాపాడడం ఇలాంటి విషయాలలో యువత ముందు ఉండాలని ఆకాంక్షించారు.



# వెంకటం పల్లి సర్పంచ్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన అవునూరు లక్ష్మీ చిన్న నర్సయ్య

**వేములవాడ నంబరు 30( ప్రజా జ్యోతి ):** వెంకటంపల్లి కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ చిన్న నరసయ్యకు మద్దత్తు ప్రకటించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నా రెడ్డి సత్యనారాయణ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వెలిచాల పెద్ద మల్లేశం, వెలిచాల చిన్న మల్లేశం,, బండ లచ్చిరెడ్డి,బండ బాబు, మైలవరం రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంకుమల్లయ్య, మహిళా సంఘ సభ్యులు ఆవు నూరి లక్ష్మి, కటకం లక్ష్మి ,లక్క బత్తిని లక్ష్మి, అవునూరి మైసమ్మ, మంకు లక్ష్మి ఆవునూరి లావణ్య, వెంకటం పల్లి గ్రామస్తులు గోగురి మధు, రాజు మంకు రాజు మంకు జయకుమార్ ఆవునూరి రాజే నరసయ్య బండ అంజయ్య



వెలిచాల రాజు, లక్క బత్తిని శ్రీనివాస్,ఆవునూరి దేవరాజ్, వల్లెం కనకయ్య, వెలిచాల రాజు, లక్క బత్తిని దేవయ్య ,బొప్పా రమేష్ గజంగి మురళి ,ఆవు నూరి పోచయ్య ,కటకం ఉషయ్య, ఆవునూరు పెద్ద పోచయ్య, లక్క బత్తిని అంబదాస్ పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంతో బతుకులు ఆగం

**- కొండగట్టులో దుకాణ సముదాయానికి అగ్నిప్రమాదం -కాళీ బూడిదైన ఆట వస్తువులు ,నిత్యవసర వస్తువులు**

**-కన్నీటి పర్యంతమవుతున్న అగ్ని ప్రమాద బాధితులు**





**మల్యాల, నవంబర్ 30,( ప్రజా జ్యోతి):** కొండగట్టు దిగువ ప్రాంతం అభయాంజనేయస్వామి విగ్రహం సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంతో సుమారు 30 దుకాణ సముదాయాల వరకు అగ్నికి ఆహుతి అయ్యాయి. జీవనోపాధి కోసం కొండగట్టుకు వలస వచ్చిన వ్యాపారులు ఆట వస్తువులు నిత్య సరుకులు అమ్మడానికి స్థలం కిరాయికి తీసుకొని ప్లాస్టిక్ కవర్లతో కంక బొంగులతో ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాలలో నివాసం ఉంటూ వారి జీవనోపాధిని పొందుతున్నారు. శనివారం అర్ధరాత్రి షాక్ సర్క్యూట్ తో నిప్పురవ్వలు ఎగిసిపడి అగ్ని ప్రమాదం సంభవించడంతో వారి బతుకులు ఆగం అయ్యాయని అగ్ని ప్రమాద బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.



**కాలి బూడిదైన ఆట వస్తువులు ,నిత్యవసర వస్తువులు :** షాక్ సర్క్యూట్ తో ఎగిసిపడ్డ నిప్పు రవ్వలతో ఒక దుకాణం నుండి మరొక దుకాణానికి మంటలు అంటుకున్నాయని ఘటన స్థలంలో ఉన్న స్థానికులు తెలిపారు. పాలిథిన్ కవర్లతో కంక బొంగులతో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయం కావడంతో మంటలు తక్కువ సమయంలోనే ఉధృత రూపం దాల్చాయి. చూస్తుండగానే లక్షలు వెచ్చించి అమ్మకానికి తెచ్చిన ఆట వస్తువులు, పూజా సామాగ్రి, తినుబండారాలు, వ్యాపారులు ఉపయోగించుకునే నిత్య అవసర వస్తువులు అగ్ని మంటలలో కాళీ బూడిదయ్యాయి. సుమారు రెండు కోట్లకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా. ఘటన స్థలాన్ని జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, ట్రాన్స్ కో ఏడి మహేందర్ పరిశీలించి బాధితులను పరామర్శించారు.

**కన్నీటి పర్యంతమవుతున్న అగ్ని ప్రమాద బాధితులు:** జీవనోపాధి కోసం కొండగట్టు ఆంజనేయస్వామి పుణ్యక్షేత్రమైన కొండగట్టుకు వచ్చి లక్షలు వెచ్చించి దుకాణాలను నిర్వహిస్తుంటే అగ్ని ప్రమాదం వల్ల తాము తీవ్ర స్థాయిలో నష్టపోయినట్లు కట్టుబట్టలు పిల్లలతో సహా రోడ్డు పాలు అయినామంటూ కన్నీటి పర్యంతం అవుతున్నారు. తమను అధికారులు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలంటూ వేడుకుంటున్నారు. **-ఆలస్యమైన ఫైర్ ఇంజన్ :** అగ్ని ప్రమాదం సంభవించగానే ఫైర్ ఇంజన్ కు స్థానికులు సమాచారం అందించారు. సమయానికి చేరుకునే పరిస్థితి లేకపోవడంతో కరీంనగర్ ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయడంతో గంటన్నర సమయం పట్టిందని ఆ లోపల మంటలు ఉగ్రరూపం దాల్చాయని సమయానికి వస్తే కొంత ఆస్తి నష్టం తగ్గేదని స్థానికులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి ,స్థానిక ఎమ్మెల్యే:** కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు మహిళా సంఘాల ద్వారా ఐదు లక్షల తక్షణ ఋణం అందించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధికారులకు సూచించారు. షాప్ దగ్ధం అయిన వారికి ఉచిత కరెంటును సప్లై మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూచన మేరకు ఇస్తామన్నారు. వారికి తక్షణ సహాయంగా ప్రభుత్వం తరపున 20వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు.

**అగ్ని ప్రమాదం పై బండి సంజయ్ ఆరా!** జగిత్యాల జిల్లా కొండగట్టు స్టేజి సమీపంలో అగ్ని ప్రమాదంవల్ల పలు షాపులు దగ్దమవడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరా తీశారు.చత్తీష్ ఘడ్ లోని రాయపూర్ లో డీజీపీల సదస్సులో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాచారం తెలిసిన వెంటనే జగిత్యాల జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు.ఫైర్ సిబ్బంది వెళ్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు.బాధితులకు అండగా ఉండాలని కోరారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ సూచించారు.

**బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది మంత్రి పొన్నం ప్రభాకర్**

కొండగట్టులో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఘటన పై జగిత్యాల జిల్లా కలెక్టర్ తో మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పర్యటించాలని ఆదేశించారు.రోడ్డుపై ఉన్న బొమ్మల దుకాణాలలో అగ్ని ప్రమాదం సంభవించిందని ,అగ్ని ప్రమాదం అర్ధరాతి జరగడం వల్ల ప్రాణాపాయం తప్పిందని షాపులు దగ్ధం అవడం వల్ల ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొచ్చారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యం

## - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), నవంబర్ 30:** డిసెంబర్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఓదెల మండల నాయకులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ పార్టీ బలోపేతం పై దృష్టి సారించారు.ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తిన దాసరి మనోహర్ రెడ్డి, అలాంటి ప్రభుత్వానికి ప్రజాస్థాయిలో గుణపాఠం చెప్పాలంటే స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఘనవిజయం సాధింపజేయడం తప్పనిసరి అని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలు%-%420 హామీల వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించాలని సూచించారు. రైతుబంధు, రుణమాఫీ, ఉచిత సాగునీటి సదుపాయం వంటి సంక్షేమాలతో కెసిఆర్ పాలనలో వ్యవసాయం అభివృద్ధి చెందగా, కాంగ్రెస్ పాలనలో యూరియా కొరతతో రైతులు లైన్లలో తల్లడిల్లే పరిస్థితి నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు వాగ్దానం చేసిన ?4,000



పెన్షన్ కూడా నెరవేరకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.ప్రజల సమస్యలను ఇంటింటికీ తీసుకెళ్లి,బిఆర్ఎస్అభ్యర్థులనుభారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి పనిచేయాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్, మాజీ వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ మండల నేతలు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ కార్యాలయం సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంగా మారింది

నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగినన్ని రోజులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నగరం నడిబొడ్డులో జ్యోతిరావు పూలే (సర్కస్)గ్రౌండ్ వెనుక నగర కాంగ్రెస్ కార్యాలయం కొనసాగింది. ఇటీవల జిల్లా,నగర అధ్యక్షులు మారడంతో సుడా చైర్మన్ గా ఉన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దానిని సుడా చైర్మన్ క్యాంపు




కార్యాలయం గా మార్చుకున్నారు. సుడా అధికారిక కార్యాలయం జెడ్పీ ఆవరణలో ఉన్నప్పటికీ పార్టీ కార్యకర్తలను,నాయకులను కలువడానికి సెలవు దినాల్లో అందరికీ అందుబాటులో ఉండడానికి ఈ క్యాంపు కార్యాలయాన్ని వినియోగించుకోనున్నారు.

# మన్ కీ బాత్ వీక్షించిన బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్ టౌన్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్ ను ఆదివారం కరీంనగర్ పట్టణం విద్యానగర్ లోని 362 పోలింగ్ బూత్ లో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు వీక్షించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ దేశ ప్రజలతో మమేకమయ్యే మన్ కీ బాత్ ప్రధానమంత్రి నరేంద్ర మోది 128 వ ఎపిసోడ్ సందర్భంగా ఎన్నో విషయాలను ప్రజలతో పంచుకున్నారని తెలిపారు. పరిశోధనా రంగంలో భారతదేశం దూసుకుపోతుందని , ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా, కష్టతరమైన వాటిని కూడా భారతదేశం సాధిస్తుందనే విషయాన్ని ప్రధాని మోదీ తెలియజేశారని



ఆయన తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం, 150 వ వందేమాతరం ఉత్సవాలు, కరీంనగర్ వెండి కళాకృతుల గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారన్నారు. కరీంనగర్లో ప్రసిద్ధి చెందిన సిల్వర్ తో తయారైన బుద్ధుడి ప్రతిమను జపాన్ ప్రధానికి , పూల ఆకృతితో ఉన్న మిర్రర్ ను ఇటలీ ప్రధానికి బహుకరించిన విషయాన్ని ప్రధాని మోదీ మన్ కి బాత్ సందర్భంగా ప్రస్తావించి, కరీంనగర్ కు గుర్తింపు ను విశ్వ వేదికపై నిలబెట్టారన్నారు. మన్ కి బాత్ సందర్భంగా కరీంనగర్ ఫిలిగ్రి వర్క్ , వెండి కళాకృతుల గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం లో ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలం చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆదివారము రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సంగీతం శ్రీనివాసులు శు భాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చాల అందించారు. కాంగ్రెస్ నాయకులు కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి ,గూగుల్ శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి ,సురేందర్ ,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# కవిత్వంలో వైవిధ్యం,నవ్యత అవసరం

## కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు నాళేశ్వరం శంకరం

**కరీంనగర్ టౌన్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** కవిత్వంలో వస్తు వైవిధ్యంతో పాటు నవ్యత ఉండాలని నూతనమైన




ఆలోచనలకు భావనలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు డా.నాళేశ్వరం శంకరం అన్నారు. భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన ఆదివారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో జరిగిన పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై కుమారి గౌత్రె శ్యామల రచించిన అక్షరమా నీకు వందనం కవితా సంపుటి మరియు అనుభవం నేర్పిన పాఠం రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ స్పృశించని అంశాలను తీసుకొని కవిత్వం రాయాలన్నారు. పరిచయమున్న అంశాలపై రాసినా అందులో నవ్యత్వం,కొత్తదనం కనిపించాలన్నారు.వయసులో చిన్నదైనా దళితుల పక్షాన, స్త్రీల పక్షాన నిలబడి పర్యావరణం, సామాజికాంశాలపై మంచి కవిత్వాన్ని అందించిన శ్యామలను అభినందించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ పిజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ శ్యామల కవిత్వంలో ప్రకృతి పర్యావరణాలతో పాటు తాత్విక చింతన, మానవతా విలువలు ఉన్నాయన్నారు. అనుభవం నేర్పిన పాఠంలో చాలా మంచి విషయాలను మల్లెలలాంటి పరిమళ పుష్పాలతో గుదిగుచ్చిన పూలదండలా కూర్చి అందించిందని, యువతకు స్ఫూర్తిదాయకమైన వాక్యాలు అనేకం ఈ పుస్తకంలో అందించబడ్డాయని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట సహాయ ఆచార్యులు డా.తన్నీరు సురేష్ మాట్లాడుతూ కవులకు దర్శనం, ప్రకటన, సృజన,ఆలోచన, విశ్వాసం అనే ఐదు లక్షణాలు ఉండాలని తెలిపారు. తాను దర్శించిన విషయాన్ని సృజనతో ప్రకటించడం తద్వారా ఎదుటివారిలో ఆలోచన కలిగించేలా కవిత్వాన్ని అందించడం ,లోకానికి హితం చేకూర్చేది అన్న విశ్వాసాన్ని కలిగి ఉండడం ప్రతి కవిలో ఉండాలని అన్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానాచార్యులు అన్నాడి గజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ కవి ఏది చెప్పినా ,ఏది రచించినా అక్షరం ద్వారానేనని, అక్షరం యొక్క గొప్పతనాన్ని వివరించారు. ప్రముఖ గజల్ కవి కాసనగొట్టు స్వప్నకృష్ణ అక్షరమా నీకు వందనం పుస్తకాన్ని, బుర్ర విజయలక్ష్మి నాగరాజ్ అనుభవం నేర్పిన పాఠం పుస్తకాన్ని సమీక్షించారు. కవి విమర్శకులు ఇటిక్యాల రాము ఆహ్వానం పలికిన ఈ సభలో కవయిత్రి తన స్పందనను తెలియజేశారు. కార్యక్రమంలో వెల్ముల జయపాల్ రెడ్డి, బొమ్మకంటి కిషన్, టి.వెంకటరమణ వెల్ముల కృష్ణారావు, నగునూరి రాజన్న, కసిరెడ్డి జలంధర్ రెడ్డి, గూడెపు కుమార్, బివిఎన్ స్వామి , పెద్దిరాజు సత్యనారాయణ రాజు ,వేములవాడ ద్రోణాచారి, విలాసాగరం రవీందర్, దామరకుంట శంకరయ్య, ఎలగొండ రవి ,కనపర్తి రాజశేఖర్, బలుగూరి జ్యోతి, భవాని శర్మ, పి. వనజ, రేగులపాటి విజయలక్ష్మి , నడిమెట్ల రామయ్య, గంప ఉమాపతి , మాంకాళి సుగుణ ,ఆర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సదస్సును జయప్రదం చేయాలి

## జిల్లా ఎమ్మార్పీఎస్ నేత గజ్జల లక్ష్మణ్

**చొప్పదండి, నవంబర్ 30(ప్రజా జ్యోతి):** డిసెంబర్ 4న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో జరిగే ఉమ్మడి జిల్లా సదస్సును జయప్రదం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ మాదిగ కోరారు. చొప్పదండిలో



ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పాపన్న నాయకత్వంలో పనిచేసే రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు ,గ్రామ అధ్యక్షులు అన్ని స్థాయిల నాయకులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాజబాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజావాణి కార్యక్రమం రద్దు

### పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లిజిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), నవంబర్ 30:** జిల్లా కలెక్టరేట్‌లో డిసెంబర్ 1వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రజలు వినతులు సమర్పించడానికి కలెక్టరేట్‌కు రావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికల మోడల్ కోడ్ అమల్లో ఉండటంతో పాటు, ఎన్నికల నిర్వహణలో అధికారులు క్షేత్రస్థాయిలో నిమగ్నమై ఉన్నందున, ఈ వారం ప్రజావాణి నిర్వహించడం సాధ్యం కాదని కలెక్టర్ తెలిపారు.

## చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి



**తంగళ్ళపల్లి నవంబర్ 30:(ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగళ్ళపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.తనిఖీలసమయంలోసిబ్బందిఅప్రమత్తంగావ్యవహారించ ందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## నిక్కచ్చిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు

### సర్పంచ్ ఎన్నికలలో ప్రలోభాలకు గురి చేస్తే చర్యలు తప్పవు

### స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి-సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధినవంబర్ 30 (ప్రజా జ్యోతి):** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కఠినంగా అమలు చేయడంతో పాటు,ప్రలోభాలను నివారించేందుకు జిల్లా పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టడం జరిగిందని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ..సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామాల్లో అభ్యర్థులు,వారి అనుచరులు డబ్బు పంచడం,ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం,కుల సంఘాలకు డబ్బు పంచడం,గ్రామ అభివృద్ధి పేరుతో డబ్బులు అడగడం,ఆశాచూపడం వంటి చర్యలపై ఎన్నికల ప్రవర్తన నియమావళిప్రకారంకేసులనమోదుచేయడంజరుగుతుందన్నారు.ప్రజ లుభయభ్రాంతులులేకుండా,స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లుచేసినట్లుతెలిపారు.ఎన్నికలప్రక్రియపారదర్శకంగా,శాంతియుత వాతావరణంలో జరిగేలా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు, మండలాల వారిగా ఎఫ్ ఎస్ టి బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం ఎన్నికలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలు ఫ్రీ ఫెయిర్ గా నిర్వహించాలి

- సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి
- ఎం.సి.సి ఉల్లంఘనల పట్ల కఠినంగా వ్యవహరించాలి
- ఎన్నికల ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
- ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించాలి
- ఎన్నికల ప్రచార ప్రక్రియ రెవెన్యూ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలి
- పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), నవంబర్ -30:** పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికలు ఫ్రీ %డ% ఫెయిర్ గా నిర్వహించాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి అన్నారు. ఆదివారం సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్ లు జె.అరుణ శ్రీ , డి.వేణులతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు అనుగు నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఎన్నిక మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు భావించి అధికారులు పని చేయాలని అన్నారు. ఎం.సి.సి అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించడానికి వీలు లేదని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించేలా చూడాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో జరిగే ప్రతి ఖర్చు వివరాలు కట్టుదిట్టంగా అభ్యర్థి ఖాతాలో నమోదు చేయాలని అన్నారు. పోలింగ్ , కౌంటింగ్ కేంద్రాలు వేర్వేరు ఉన్న చోట బ్యాలెట్ తరలింపు అప్రమత్తంగా చేయాలని అన్నారు. ప్రతి విడత పోలింగ్ కు రెండు రోజుల ముందు వైన్ షాప్స్ మూసి వేసేలా చూడాలని అన్నారు. తనిఖీ లలో జప్తు చేసే నిధులు నిబంధనలు ప్రకారం చేయాలని అన్నారు.పంచాయతీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించాలని, ఎక్కడ చిన్న పొరపాటు కావడానికి ఆస్కారం లేదని, ఫ్రీ అండ్ ఫేయిర్ గా ఎన్నికలు నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఎం.సి.సి. నిబంధనల ఉల్లంఘనలు జర్గకుండా చూడాలని, అభ్యర్థులు వినూత్న రీతిలో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తారని, దీనిని నిరోధించేందుకు పక్కా నిఘా పెట్టాలని అన్నారు.నామినేషన్ల సమయంలో అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల పరిమితి వివరాలు అందించాలని, నామినేషన్ లో ఉపసంహారణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉండే ప్రతి అభ్యర్థికి ఎన్నికల ప్రచార వ్యయ వివరాల నమోదు చేసేందుకు రిజిస్టర్ లు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఎక్కడా కూడా ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం కావద్దని స్పష్టంగా తెలిపారు. అభ్యర్థుల ఫిర్యాదుల స్వీకరణ కు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, తద్వారా ఎన్నికల పట్ల నమ్మకం పెరుగుతుందని, చిన్న ఫిర్యాదును కూడా నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తూ బృందంగా పని చేయాలని, ఎన్నికల పారదర్శకంగా జరగాలని అన్నారు. ఎఫ్.సి.టి , ఎస్.ఎస్.టి ఏర్పాటు పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం ఎన్నికల సిబ్బంది శిక్షణ, బ్యాలెట్ పేపర్, ప్రింటింగ్ మేటిరయల్ , బ్యాలెట్ బాక్స్, రవాణా వాహనాలు, గుర్తుల కేటాయింపు మొదలగు వివిధ అంశాలకు సంబంధించిన అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు , రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు , మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు. మొదటి విడత జరిగే 99 గ్రామ పంచాయతీలకు 823 నామినేషన్ స్వీకరించామని, రెండవ విడత నోటిఫికేషన్ నేడు విడుదల చేయడం జరిగిందని అన్నారు. నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నామని, ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. పంచాయతి ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ లో హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేశామని, అది 24 గంటలు పని చేసేలా మూడు షిఫ్టులలో సిబ్బంది నియమించామని అన్నారు. ఎన్నికల సంబంధించి వచ్చే వివిధ ఫిర్యాదులను పరిశీలించే సమస్యలను పరిష్కరించేందుకు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు, సభల నిర్వహణకు తహసిల్దార్, పోలీస్ అధికారులు అనుమతి అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. నామినేషన్ల ముగిసి అభ్యర్థుల ఫైనల్ అయిన తర్వాత ప్రలోభాలు పెరిగే అవకాశం ఉందని, క్షేత్రస్థాయిలో బృందాలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారం ను తహసిల్దార్ , ఆర్డిఓ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, కులాలు మతాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే రికార్డు చేసి నిబంధనలను ప్రకారం వారిని పోటీ నుంచి తొలగించే అవకాశం ఉంటుందని అన్నారు.ఎన్నికల సిబ్బంది కేటాయింపు పోలింగ్ కేంద్రాల వారీగా 3వ ర్యాండమైజేషన్ సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చాలా తీవ్రంగా ఉంటుందని , ఎక్కడ ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రౌడీ షీటర్లు, గత ఎన్నికల్లో సమస్యల సృష్టించిన వారిని బైండోవర్ చేయాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. కులాలు, మతాల మధ్య ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలు ఉపేక్షించడం జరగదని , బెల్ట్ షాపులను మూసి వేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు బి.గంగయ్య, సురేష్, డీసీపీ. రామ్ రెడ్డి ,ఏసిపి రమేష్, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, డిపిఓ వీరు బుచ్చయ్య, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



# వీధుల్లో నిశ్శబ్దం.. ఫోన్లలో ప్రచార దుమారం

- సోషల్ మీడియాలో యువత దండయాత్ర- పోస్టర్లు తగ్గాయి.. స్టేటస్ లే మాట్లాడుతున్నాయి
- గ్రామాలు నిద్రలో.. ఫోన్లు మాత్రం రాజకీయ జాగారంలో- 23 గ్రామాల్లో యువత జోరు
- సోషల్ మీడియాలోనే సర్పంచ్ ప్రచారం

**మల్లాపూర్ మండలంలో ఈసారి సర్పంచ్ ఎన్నికల వాతావరణం పూర్తిగా నూతన రూపం దాల్చింది.మండలంలోని 23 గ్రామాలన్నీప్రచార శైలిలో పెద్ద మార్పును చవిచూస్తున్నాయి.గోడ మీది పోస్టర్లు, వీధుల్లో మైక్సెట్ ర్యాలీలు,బృందాలతో తిరిగే పాత తరహా ప్రచార శబ్దం ఇప్పుడవి ఎక్కడా కనిపించవు.గ్రామాల్లో ప్రచారం దిగివచ్చి వీధుల్లో ఆగిపోయినా.. సోషల్ మీడియా వేదిక మాత్రం క్షణం నిమిషం ఆగడం లేదు.గ్రామాల్లో ప్రచార రంగం పూర్తిగా యువత చేతుల్లోకి వెళ్లిపోయింది.ప్రతి ఫోన్ ఒక ప్రచార ఆయుధంగా మారిపోయింది. తమకు నచ్చిన నాయకుడి పనులనుగుర్తుచేస్తూయువత వాట్సాప్ గ్రూపుల్లో,ఫేస్‌బుక్‌లో,షార్ట్ వీడియోలరూపంలోభారీడైలాగులను విరజిమ్ముతున్నారు.అభివృద్ధి అంటేమా నాయకుడే,బిర్యానీకి కాదు,పనిచేసేవారికి ఓటుఅంటూ ప్రచారం చేస్తున్న గ్రామాల్లో చక్కర్లు కొడుతోంది.ఈ దృశ్యం చూస్తుంటే ఈసారి రాజకీయం వీధుల్లో కాదు..ఫోన్లలోనే జరుగుతున్నదన్న నిజం స్పష్టంగా కనిపిస్తోంది.**



**మల్లాపూర్ నవంబర్ 30,ప్రజాజ్యోతి:-** కార్యకర్తలకోసం ఎదురుచూసే రోజులు పోయాయి..గతంలో నాయకుల వద్ద కార్యకర్తలనుసమీకరించాలంటే పెద్ద కష్టాలే కనిపించేవి.యువత ఆకర్షణలేకుంటేప్రచారం నిలిచిపోవాల్సిన పరిస్థితిఏర్పడేది.కానీఇప్పుడుసమీకరణమే మారిపోయింది.చేతిలో ఫోన్ ఉన్నంతవరకు ప్రతి యువకుడే కార్యకర్త.వారే ప్రచారం చేస్తారు, వారే వీడియోలు తయారు చేస్తారు, వారే షేర్ చేస్తారు. ఒకే రీల్,ఒకే స్టేటస్,ఒకే డైలాగు,ఊరి నుంచి ఊరికి నిమిషాల్లో వ్యాప్తి చెందుతోంది.

**23 గ్రామాలు..ఒకే దృశ్యం**

మండలం మొత్తంలో ఒకే రిపోర్ట్ వినిపిస్తోంది.సోషల్ మీడియా పిడుగు వేగంతో ప్రచారం సాగుతోంది.ఎవరు ఏ నాయకుడికి మద్దతు ఇస్తున్నారో గ్రూపుల్లో పడే సందేశాలే చెబుతున్నాయి.ఊరి సభలు తగ్గినా.. ఆన్‌లైన్ చర్చలు పెరిగాయి.వాల్ పోస్టర్లు తగ్గినా..స్టేటస్ పోస్టర్లు ఊరిని నింపేశాయి.

**ఈసారి ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తి..యువతే**

పాత తరహా ప్రచారం వెనక్కు తగ్గి,కొత్త తరహా ప్రచారం ముందుకు దూసుకెళ్తున్న మల్లాపూర్ మండలంలో యువతే ప్రధాన శక్తిగా ఎదిగింది.ప్రతి గ్రామంలోనూ ఇదే మాట వినిపిస్తోంది.ఈసారి ప్రచారం సోషల్ మీడియాలో ఎంత బలంగా నడుస్తుందో ఈ ఎన్నికల వేడి కూడా అంతకంతకూ పెరుగుతుందని చెప్పవచ్చు.

**- మహిళల ఓట్లు కీలకం..**

అయితే యువత ఇంత వేగంగా సోషల్ మీడియాలో తమ నాయకుడి పై అభిమానాన్ని చాటేలా ప్రచారం చేస్తున్నప్పటికీ మండలంలో మహిళా ఓట్లు కీలకంగా మారనున్నాయి. నాడు ప్రచారం చేస్తూ నాయకులు ఇంటింటికి వెళ్లి గడప గడపకి తమ గోడును వినిపిస్తూ తాము చేసే పనిని చెబుతూ మహిళల ఓట్లు అడిగేవారు. ఇప్పుడు ఆ తరహా లేకపోవడంతో మహిళల ఓట్లు ఏ వైపు మొగ్గు చూపుతాయో వారే గెలిచేలా మండలంలో వినిపిస్తుంది. సోషల్ మీడియాని నమ్ముకున్న నాయకులు మహిళల వద్దకు వెళ్ళమని అనుకుంటే మాత్రం ఓటమిపాలు తప్పదనే సంకేతాలు మండలంలో బలంగా వినిపిస్తున్నాయి.

# కరీంనగర్ రూరల్ ఎస్ఐ సయ్యద్ అంజాద్‌కు ఘన వీడ్కోలు



**కరీంనగర్ క్రైం,నవంబర్ 30,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ సయ్యద్ అంజాద్ విధుల్లో 42 ఏళ్లపాటు నిరంతరం సేవలందించి ఆదివారం అధికారికంగా విరమణ పొందారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీస్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ ఏ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐ అంజాద్ పోలీసు శాఖలో చేసిన సేవలు అభినందనీయమని ప్రజాప్రేమ,నేర నిరోధక చర్యల్లో ఆయన చూపిన కృషి పోలీసు శాఖకు ఆదర్శమని పేర్కొన్నారు. సహచర అధికారులు,సిబ్బంది పూలమాలలు వేసి సన్మానిస్తూ ఆయన భవిష్యత్తు జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ వీడ్కోలు సమావేశంలో రూరల్ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ఐలు నరేష్,లక్ష్మారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు,

# దివ్యాంగుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**కొనరావుపేట: నవంబర్.30(ప్రజా జ్యోతి):**
డిసెంబర్ 3 బుధవారం నిర్వహించనున్న దివ్యాంగుల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోనరావుపేట మండల వికలాంగుల సంక్షేమ సంఘం బాధ్యులు ఎల్లె రవీందర్రెడ్డి. పల్లం లింగయ్య.. సిర్రం నర్సయ్య కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగుల దినోత్సవాన్ని అన్ని మండలాల్లో అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలన్నారు.. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండలకేంద్రంలో ఉదయం 11 గంటలకు ర్యాలీ.. సమావేశం తదితర కార్యక్రమాలు ఉంటాయని. ఈ కార్యక్రమాలకు అన్ని గ్రామాల దివ్యాంగులు హాజరుకావాలని కోరారు. వారి వెంట మాందాల సుధాకర్ తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు తక్షణ సహాయం



**మల్యాల,నవంబర్ 30, ప్రజాజ్యోతి:** కొండగట్టు లో శనివారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో 25 దుకాణాలు పూర్తిగా దగ్నం కావడంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తక్షణ సహాయాన్ని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను అనుసారం ఆదివారం అగ్ని ప్రమాద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి తక్షణ సహాయం కింద 5000 రూపాయలు 10 కిలోల బియ్యం పంపిణీ చేసినట్లు మల్యాల తాసిల్దార్ వసంత తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల తాసిల్దార్ వసంత ,ఆర్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన రెండవ దశ నామినేషన్ల పర్వం

- కొడిమ్యాల మండలంలో మొదటి రోజు 74 నామినేషన్లు దాఖలు




**కొడిమ్యాల,నవంబర్ 30,(ప్రజాజ్యోతి):**
రెండవదశ సర్పంచ్ ఎన్నికల కోసం ఆదివారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది.కొడిమ్యాల మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు,216 వార్డులకు సంబంధించి 7 కేంద్రాల్లో మొదటి రోజు సర్పంచ్ పదవికి 33,వార్డు స్థానాలకు 41.. మొత్తంగా 74 నామినేషన్లను స్వీకరించినట్లు ఎంపీడీఓ స్వరూప తెలిపారు.

## నామినేషన్ కేంద్రాల పరిశీలన




**కొడిమ్యాల,నవంబర్ 30,(ప్రజాజ్యోతి):**
మండలంలోని కొండాపూర్,కొడిమ్యాల గ్రామ పంచాయితీ భవనాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుడు రమేష్ ఆదివారం పరిశీలించారు.సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**కరీంనగర్ క్రైం,నవంబర్ 30,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ దుర్షేడ్,మొగ్దుంపూర్ గ్రామాల్లో అక్రమంగా ఇసుకను రవాణాచేస్తున్ననాలుగుట్రాక్టర్లనురూరల్‌పోలీసులుపట్టుకున్నారు,ఆదివారం నిర్వహించిన పోలీసులు తనిఖీల్లో అనుమానాస్పదంగా వెళ్లుతున్న ట్రాక్టర్లను ఆపి తనిఖీ చేయగా, సరైన పర్మిట్లు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు 4 ట్రాక్టర్లను గుర్తించారు.ఈ సందర్భంగా సంబంధిత ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి రాయితీలు ఉండబోవని ఆయన హెచ్చరించారు.